మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
శనివారం, నవంబర్ 4, 2023 పేజీలు :


## కాంగ్రెస్ పాలనలో రాబంధులే తప్ప రైతు బంధు లేదు

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**
**-సంగెం మండలంలో జోరుగా సాగుతున్న భారాస ఎన్నికల ప్రచారం..**
**-బహ్మారథం పడుతున్న ప్రజలు**



**సంగెం, నవంబర్ 3, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో సంగెం మండలం వంజరపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పలు కాలనీలలో పర్యటిస్తూ కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ -మిగతా 2లో

### వేడుకలా ప్రారంభమైన రేవూరి ప్రకాశ్ రెడ్డి

# ఎన్నికల ప్రచార యాత్ర

**- అపూర్వ స్వాగతం పలికిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలు**
**- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ఎల్లవేళలా అండగా ఉంటా**
**- పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా**
**- ప్రచార యాత్రలో రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు**



**పరకాల, నవంబర్ 3, మనం న్యూస్ :** పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి తొలి రోజు పాదయాత్రలో కనిపించిన దృశ్యాలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు వెన్నంటి రాగా కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన తర్వాత కటాక్షపూర్ నుంచి ప్రచార యాత్రకు శ్రీకారం చుట్టారు. హౌస్ బుజుర్గ్ లో పర్యటించి ప్రజలనుద్దేశించి రేవూరి మాట్లాడారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాటిచ్చారు. మాయమాటలతో మోసం చేసే నైజం కాదని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తిత్వం తనదన్నారు, పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత వహిస్తానని చెప్పారు, మాయమాటల కెసిఆర్ పాలనలో బంగారు తెలంగాణ బూడిద తెలంగాణగా మారిందని మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం వంటి హామీలు నెరవేర్చలేదని అన్నారు. అధికార అవినీతి భూతాన్ని తరిమికొట్టాలంటే అందరం సమిష్టిగా సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షం వహించాలని విజ్ఞప్తి చేశారు. ఏ ఒక్క హామీ నెరవేర్చని కెసిఆర్ పాలన అవసరమా అంటూ ప్రశ్నించారు. నిజమైన ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, మాయల మరాఠీ కేసీఆర్ ను ఇంటికి సాగనంపడమే ధ్యేయంగా పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### తండాల తలరాతలు

# మార్చిన ఘనత కెసిఆర్ దే !

**-బిఅర్ఎస్ పాలనలోనే గ్రామాలకు మహర్ధశ**
**-గిరిజనులను విభజించే కుట్రకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి**
**-బిఆర్ఎస్ ను మరోసారి గెలిపించండి**
**-సీఎం కెసిఆర్ ను మరోసారి ముఖ్యమంత్రి చేయండి**
**-మండలంలో దుబ్బ తండా, గుడి కుంట తండాల తండాబాటలో రాష్ట్ర మంత్రి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు**





**పాలకుర్తి, నవంబర్ 3, మనం న్యూస్ :** తండాల తలరాతలు మార్చిన ఘనత కెసిఆర్ దేనని, అలాంటి కెసిఆర్ ని మరోసారి ఆశీర్వదించలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పాలనలో గ్రామాలకు మహర్ధశ -మిగతా 2లో

### అధికారంలోకి వస్తే

# ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం





**రఘునాథపల్లి, నవంబర్ 3, మనం న్యూస్ :** త్వరలో జరిగే సెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం లోని కోడూరు, రామన్నగూడెం, గబ్బెట, కన్నాయిపల్లి,బంజీపేట్ పిట్టల గూడెం గ్రామాలలో సింగపురం ఇందిరా ప్రచారం నిర్వ హంచారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయడం -మిగతా 2లో

### నాన్నను గెలిపించండి...

# అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం

**-పల్లాకు పట్టం కడితే పల్లెలు అభివృద్ధి చెందుతాయి**
**-పల్లాకు స్వల్ప అస్వస్తత.. ఒక్కరోజు ప్రచారానికి దూరం**
**-చేర్యాలలో పల్లా కుంటుంబ సభ్యులు, ఎమ్మెల్యే రాజయ్య ప్రచారం.**
**-గడపగడప తిరిగి ప్రచారం నిర్వహించిన మండల శ్రీరాములు**
**-పల్లా కోసం ప్రచార హెూరు. చేతులు జోడించి ఓటు అడిగిన అనురాగ్**



**జనగామ, సెప్టెంబర్ 3, మనం ప్రతినిధి :** నాన్నను గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో చూపించి జనగామ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాం క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన పల్లాకు పట్టం కడితే పల్లెలు భాగుపడుతాయని, లేదంటే మరో ఐదు సంవత్సరాలపాటు అరిగోస పడాల్సిన పరిస్తితి ఏర్పడుతుందని పల్లా అనురాగ్ రెడ్డి -మిగతా 2లో

## నాన్నను గెలిపించండి... అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం



**మొదటి పేజీ తరువాయి...** అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమని నీలిమ, తనయుడు అనురాగ్ రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా చేర్యాలలోని పలు వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతులెత్తి నమస్కరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రాంత అభివృద్ధి కోసం పల్లాను గెలుపించుకుంటే పలు పరిశ్రమల ఏర్పాటుతో పాటు నిరుద్యోగ నిర్మూలనకోసం ముందడుగు వేసేవారిలో మొదటి వాడుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉంటాడని అన్నారు.

పల్లా కోసం ఎమ్మెల్యే రాజయ్య, మండల శ్రీరాములు ప్రచారం .....

పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వల్ప అస్వస్తతకు గురికావడంతో ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మండల శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దవిత్తున చేర్యాల మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించడంతో ఓట్ల పండగ వాతావరణం తలపించింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పంపిన రామ బాణాన్ని తిరిగి అసెంబ్లీకి పంపిస్తే జనగామ నియోజక వర్గం కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందడం ఖాయమని అన్నారు. ఒక పక్క రాజకీయ నాయకులు, మరో ప్రక్క పల్లా కుంటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించడంతో చేర్యల ప్రాంతం గులాభిమయంగా మారినట్లు అనిపించింది. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కన్నీరు పెట్టుకున్న తెలంగాణ ప్రాంత ప్రజలు కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడంతో ప్రతి వారు సంతోషంగా ఉన్నారని అన్నారు. కెసిఆర్ అంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తే ....



**మొదటి పేజీ తరువాయి...** జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి మయం అయిపోయిందని, వారు చేపట్టిన ప్రాజెక్టులు, బ్రిడ్జీలు నాసిరకంగా నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ సందర్భంగా కాంగ్రె పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలైన మహిళ లక్ష్మి పథకంలో భాగంగా ప్రతీ మహిళకు నెలకు రూ.2500 అందిస్తామని అన్నారు, అలాగే గ్యాస్ సిలెండర్ను రూ.500ల కి అందిస్తామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా క్రింద ప్రతీ ఏటా రైతులకు రైతుబంధు రూ. 15వేలు అందించడం జరుగుతుందని, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు వరిపంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకునే వారికి రూ. 5లక్షలు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అందించడం జరుగుతుందని అన్నారు. యువ వికాస పథకం విద్యాభరోసా ఇంట ర్నేషల్ స్కూల్, ఆసరా ఫించన్ 4వేలు, ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షలు అందించడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. అలాగే పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. స్టేషన్గన్పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఎన్నికల ఇంచార్జ్ పింగిలి వెంకట్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ,జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, ఎంపీటీసీలు పేర్ని ఉషా రవి, రచ్చ సోమనాథ్, బానోత్ బిక్షపతి నాయక్, అల్లిబిల్లి కృష్ణ, సర్పంచులు ముప్పిడి శ్రీధర్, తుమ్మ విజయ మేరీ, పెండ్లి లావణ్య, తోటకూరి రమేష్ యాదవ్, నీలం యువరాజ్ పాల్గొన్నారు.

### తండాల తలరాతలు

# మార్చిన ఘనత కెసిఆర్ దే !



**మొదటి పేజీ తరువాయి....** లభించి, నేడు స్వయం పాలనలో స్వతంత్ర పాలన సాగించుకుంటూ గ్రామ పంచాయతీలుగా వెలుగొందుతున్నాయి. నాడు 7 శాతమే రిజర్వేషన్లు ఉండేదని కెసిఆర్ సిఎం అయ్యాక 12 శాతానికి రిజర్వేషన్లు పెంచారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గిరిజనుల మధ్య వర్గీకరణ చిచ్చు పెడుతున్నాడు. అభివృద్ధి లేక బాధపడ్డ తండాలే ప్రగతి పథాన నడుస్తున్నాయని, అందుకు తండా వాసులు కెసిఆర్ కు ఋణపడి ఉండాలని అన్నారు. మండలంలోని దుబ్బ తండా, గుడి కుంట తండాల్లో తండా బాట నిర్వహించి, పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రచార సభలలో మంత్రి దయాకర్ రావు మాట్లాడారు. తెలంగాణ కు ముందు తండాలు సాగునీరు, లేక, మంచినీరు లేక, కనీస సదుపాయాలు లేక తండ్లాడేవి. కనీస సౌకర్యాలు లేక గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. తెలంగాణ తర్వాత, కెసిఆర్ సీఎం అయ్యాక తండాల తండ్లాట తప్పించారు. ప్రతి తండాను గ్రామ పంచాయతీ గా మార్చారు. వారి తండాల్లో వారి రాజ్యాన్ని తెచ్చారు. దీంతో మంచినీటి కోసం కిలోమీటర్ల కొద్ది పోయే బాధ తప్పింది. సాగునీటితోపాటు భూగర్భ జలాలు పెరిగాయి. ఇతర గ్రామాల శివార్లుగా ఉండే తండాలకు కనీస సదుపాయాలు కలిగాయి. గ్రామాలకు దీటుగా గిరిజన తండాల అభివృద్ధి పరచిన ఘనత మన బిఆర్ఎస్ ప్రభుత్వానిది. ఒక్కో తండాకు రూ. కోటి తో అభివృద్ధి జరిగిందని, ఇంకా కోట్లాది రూపాయల సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ప్రతి తండాకు నూతన గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటు అవుతున్నది. అన్నారు. ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసిఆర్ ది అయితే, అదే ఎస్ టి లలో వర్గీకరణ చిచ్చుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నడు. తండాలకు ఓట్ల కోసం వచ్చే ఆ పార్టీ నాయకులను తరిమికొట్టలని పిలుపునిచ్చారు. తెలంగాణకు ముందు రాష్ట్రంలో తండాలు ఎలా ఉండేవి, ఇప్పుడు ఎలా ఉన్నాయో విశ్లేషించుకోవాలి. తమ పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఇవ్వని హామీలు, తెలంగాణలో కాంగ్రెస్ ఇస్తుందా అని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చేది లేదు. ఇచ్చేది లేదు అన్నారు.

3 గంటల కరెంటు కావాలా ......

3 పంటల కరెంటు కావాలా ....

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్ళీ కష్టాలు తప్పవు అన్నారు. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోంది. 24 గంటల కరెంటు కావాలా ? 3 గంటల కరెంటు కావాలా ? 3 పంటల బిఆర్ఎస్ కావాలా ? ప్రజలు తేల్చుకోవాలి. మన కోసం పాటుపడుతున్న సీఎం కెసిఆర్ కు, నాకు అండగా నిలవాలి. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. కష్టాల్లో సుఖాల్లో మీతో నేను ఉన్నాను. ఎప్పుడూ ముఖం తెలియని వాళ్ళు మీ దగ్గరకు వస్తున్నారు. ఈ ఎన్నికలు అయిపోతే వారు వెళ్ళిపోతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రికి తండావాసులు ప్రత్యేకించి మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో బతుకమ్మలతో ఎదురేగి, కుంకుమ తిలకం దిద్ది, బైక్ ర్యాలీ నిర్వహిస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాబంధులే తప్ప రైతు బంధు లేదు







**మొదటి పేజీ తరువాయి...**మంగళ హారతులతో, డప్పు చప్పుళ్ళతో అపూర్వ స్వాగతం పలికిన సంగెం మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంను అభివృద్ధి చేసామని, సాగు నీటి కోసం నాడు రైతులు అష్ట కష్టాలు పడ్డారని, ఇప్పుడు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే స్థాయికి చేరామని చెప్పారు. రైతులు బాగుపడుతుంటే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి రైతు బంధు సాయాన్ని అడ్డుకున్నదని మండిపడ్డారు. ఇతర పార్టీల హయాంలో రాంబంధులే తప్ప రైతుబంధు, దళితబంధు లేవని, వ్యవసాయం నిలదొక్కకోవాలానే రైతు బంధు తీసుకువచ్చామని తెలిపారు. నేడు రాష్ట్రంలో భారస ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్దిపొందని ఇల్లుపెదన్నారు. పనిచేసే భారాస పార్టీ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధి కేసీఆర్ పదేండ్లలో చేసి చూపారు. దేశానికే ఆదర్శంగా మన తెలంగాణని నిలిపిన ఘనత కేసీఆర్ దన్నారు. గత పది సంవత్సరాల క్రితం తెలంగాణ ఎలా ఉందో ప్రస్తుతం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలు గమనించాలన్నారు. మండలంలో కేసీఆర్, కేటీఆర్ సహకారంతో ఏర్పాటుచేసుకున్న కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో మన నియోజకవర్గానికి చెందిన యువత, మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని, త్వరలోనే కొత్తగా ఏర్పాటైన కైటెక్స్ ప్రారంభం చేసుబోనున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను మూడోసారి గెలిపించి దిమ్మ తిరిగేలా షాక్ ఇవ్వాలని ప్రజలకు కోరారు. కాంగ్రెస్, బిజెపి వాళు ళ్ల గ్రామాల్లో ప్రచారానికి వస్తే తెలంగాణకు ఏమిచేసారో చెప్పాలని నిలదీయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొంతి మాధవరెడ్డి గెలుపు ఖాయం

## -మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్



**చెన్నారావుపేట, నవంబర్ 3, మనం న్యూస్ :** నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి గెలుపు ఖాయం అని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటిలను ఇంటి ఇంటికి తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు.రానున్న ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టి గెలవడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది అని బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు న్యాయం జరుగలేదు అని కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకొని దాచుకున్నారు. అని దళిత బంద్,బీసీ బంద్,గృహలక్ష్మి వంటి పథకాలతో ప్రజలను మభ్యపెట్టారని రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటుగా పదిహేను వేల రూపాయలను రైతులకు, రైతు కూలీలకు ఏడాదికి పన్నెండు వేల రూపాయలు వరి పంటకు క్వింటాల్ కు ఐదు వందల బోనస్ అందించబోతున్నారనీ, ఐదు వందల రూపాయలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో పాటుగా ప్రతి మహిళకు ఇరవై ఐదు వందల రూపాయలు అలాగే ఇల్లు లేనివారికి ఇందిరమ్మ పథకంలో ఇంటి స్థలంతో పాటుగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వనున్నారని దీనితో పాటుగా ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో పథకాలను అందించబోతుంది అని నియోజకవర్గం ప్రజలు అందరు చేయి గుర్తుకు ఓటు వేసి దొంతి మాధవరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎడ్ల నారాయణ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు కల్లెపు రాజశేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ మండల నర్సింహారాములు,మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, ఉప్పరపెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వట్టే తిరుపతి రెడ్డి, లింగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,గొట్టుముక్కల సంపత్, పెరుమాండ్ల మల్లారెడ్డి,వార్డ్ మెంబెర్స్, నందికొండ శోభాదేవేందర్ రెడ్డి, పురం మంజుల మల్లయ్య,కల్లెపు శ్రీదేవి హరికృష్ణ, ఉప్పునూతుల మానసలింగమూర్తి, కీసరి రమేష్, పైండ్ల యాకయ్య, బ్రాహ్మయ్య,వెల్ది రఘు, దొంతి మధుకర్ రెడ్డి యూత్ నాయకులు మైదం రాకేష్, అన్నబోయిన రాకేష్, గొట్టుముక్కల వెంకటేష్, కర్రే రమేష్,అనుముల రాజుకుమార్, బుర్రి అశోక్, తాటికొండ జనార్దన్, గానపాక రాంబాబు, మురహరి పవన్, తప్పేట అఖిల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గరిమిళ్లపల్లిలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**టేకుమట్ల, నవంబర్ 3, మనం న్యూస్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని గరిమిళ్ళపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన గరిమిళ్ళ పెల్లి సర్పంచ్ నల్లబెల్లి రామా రవీందర్ గ్రామంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులతో కలిసి నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ నల్లబెల్లి రామా రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అడిగారు ఓట్ల కోసం ఇండ్ల ముందుకు వచ్చిన బిఆర్ఎస్ బృందానికి జనాలు అపూర్వ స్వాగతం పలికారు ప్రతి ఒక్కరూ గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి, ఎంపీపీ రెడ్డి, మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఆకునూరి తిరుపతి, గ్రామ ఎంపిటిసి ఏనుగు లచ్చిరెడ్డి, సంగి రవి, గరిమిళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దాసరపు శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, సలిగంటి సంపత్, పెరకారి నర్సింగరావు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఒక నామినేషన్ దాఖలు

# నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం




**నర్సంపేట, నవంబర్ 3, మనం న్యూస్ :** నర్సంపేట నియోజవర్గ శాసనసభ ఎన్నికలలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభంలో మొదటి రోజున ఎంసిపిఐ యు పార్టీ అభ్యర్థి పెద్దారపు రమేష్, ఇండిపెండెంట్ అభ్యర్థి ఇమ్మడి చిన్ని కృష్ణ నామినేషన్ వేసినారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శాసనసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. 103 వ అసెంబ్లీ నియోజవర్గ నర్సంపేటలో రాజకీయ పార్టీల నాయకులతో మీటింగ్ ఏర్పాటు చేసి నామినేషన్ ప్రక్రియ లో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 03 నుండి 10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతాయని ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడుతుందని తెలియజేశారు. ప్రభుత్వ సెలవు దినం రోజున నామినేషన్లు స్వీకరించబడవని పేర్కొన్నారు.

## గ్రహణ మొర్రికి ఉచిత శస్త్ర చికిత్స

**చిల్పూర్, నవంబర్ 3, మనం న్యూస్ :** గ్రహణ మొర్రితో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి హైదరాబాదులో ఉచిత శస్త్ర చికిత్సను పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, బసవతారకం హాస్పిటల్, హైదరాబాద్ సంయుక్తంగా చేయించ నున్నట్లు జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణ మొరితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను గుర్తించి వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసే కార్యక్రమాన్ని ఈనెల 6 న జనగామ జిల్లా కేంద్రంలోని ఎంఆర్సి ఆవరణలో భవిత కేంద్రంలో మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా ఐఈ కోఆర్డినేటర్ నరసింహారావు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. గ్రహణ మొర్రి ఆపరేషన్ కు అర్హులైన వారిని ఎంపిక చేసే నిర్ధారణ శిబిరానికి హాజరయ్యేవారు ఆధార్ కార్డ్, తెల్ల రేషన్ కార్డులను వెంట తెచ్చుకోవాలని వారు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న 9885159906, 9701877349 నెంబర్లను సంప్రదించాలని వారు ఆ ప్రకటనలో కోరారు. ఈ శిబిరాన్ని గ్రహణ మొర్రి వ్యాధిగ్రస్తులు మూడు నుండి 50 సంవత్సరాల వరకు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం



**గీసుగొండ, నవంబర్ 3, మనం న్యూస్ :** బిజెపి, కాంగ్రెస్ పార్టీల విధివిధానాలు నచ్చకనే ఆ పార్టీలను వీడి బిఆర్ఎస్ లో చేరుతున్నారని పరకాల టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం గీసుకొండ మండలం సూర్యతండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ పలువురు బిఆర్ఎస్ లో చేరారు. వారికి చల్లా ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల విధివిధానాలు నచ్చకనే ఆ ఆ పార్టీలను వీడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని, బిజెపి పార్టీకి క్యాడర్ లేదని అన్నారు. ఆ పార్టీలు చెప్పే మాయమాటలు ప్రజలు ఎవరు నమ్మరని, ప్రజాసంక్షేమ లక్ష్యంగా ముందుకు పోతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం వెంటే ప్రజలు ఉన్నారని, మూడోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరినవారిలో ఆంగోతు రాజు, తిరుపతి, రాహుల్, ఆలు, వాంకుడోతు నరసింహ, అజ్మీర బిక్షపతి, అజ్మీర బతుకమ్మ కోఆప్షన్ మెంబర్, కొర్ర రాజు, శంకర్, నర్సింహలతో పాటు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డి వెంటే హౌజ్ బుజుర్గ్ గ్రామస్థులు



**ఆత్మకూరు, నవంబర్ 3, మనం న్యూస్ :** పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే మేముంటామని, తమ స్వార్థ ప్రయోజనాలకోసం కన్నతల్లిలాంటి పార్టీకి మోసం చేసిన వారికి తగిన బుద్ధిచెప్పుతామని ఆత్మకూరు మండలం హౌజ్ బూజుర్గ్ గ్రామస్థులు తేల్చిచెప్పారు. ఆదివారం పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ని వారి నివాసంలో గ్రామస్థులంతా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ నమ్మిన వ్యక్తిని మోసం చేసి పార్టీ మారిన వ్యక్తులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వారు తీసుకున్న దిగజారుడు రాజకీయ నిర్ణయాన్ని గ్రామస్తులు ఎవ్వరు సమర్ధించడం లేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన హౌజ్ బూజుర్గ్ గ్రామస్థులు బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి వెంటే ఉంటామన్నారు. నమ్మిన పార్టీకి,నమ్మిన వ్యక్తికీ పదవులు అనుభవించి, మోసం చేసే ద్రోహులను నమ్మే ప్రసేక్తే లేదన్నారు. ఎన్ని కుతంత్రాలు చేసిన ఈ ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి గెలుపును ఆపలేరని తేల్చిచెప్పారు. తమ గ్రామాన్ని ఏకగ్రీవం చేసి చల్లా ధర్మారెడ్డి కి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, హౌజ్ బూజుర్గ్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గడపగడపకు బిఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



**మల్హార్, నవంబర్ 3, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని తాడిచెర్లలో బిఆర్ఎస్ నాయకులు ఇంటి ఇంటికి తిరుగుతూ అక్కపాక సమ్మయ్య ఆధ్వర్యంలో పుట్ట మదన్న గెలుపు కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రు నాగయ్య పాల్గొనడం జరిగినది వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి మన మంతిని నియోజకవర్గంలో పుట్ట మదన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేశరపు బాలయ్య, బొబ్బిలి రాజయ్య, మంథని సమ్మయ్య, మహేందర్, చల్ల కుమారస్వామి, చాట్లపల్లి శీను, బండారి మల్లయ్య, సారంగం తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు గా దొమ్మటి కృష్ణకాంత్



**పరకాల, నవంబర్ 3, మనం న్యూస్ :** పరకాల రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మళ్ళక్కపేట గ్రామానికి చెందిన దొమ్మటి కృష్ణకాంత్ ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి నియమించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపీటీసీ పర్నేం మల్లారెడ్డి, మళ్ళక్కపేట మాజీ సర్పంచ్ రఘునారాయణ, మళ్ళక్కపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు మమునూరి రాజు, పరకాల ఎస్సి సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, బొజ్జం రాజు, అంబిర్ శ్రీనివాస్, దొమ్మటి రాజయ్య, తిక్క రాజేష్, బొల్లారం సుమన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హస్తం గూటికి మాజీ సర్పంచ్ కొత్తూరి రవీందర్ రెడ్డి

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గండ్ర సత్యనారాయణ రావు**



**మొగుళ్లపల్లి, నవంబర్ 3, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కొత్తూరి రవీందర్ రెడ్డి హస్తం గూటిలో చేరారు. ఆయనకు భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ కండువా కప్పి..పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తూరి రవీందర్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పని చేసి ఉప సర్పంచ్ గా, సర్పంచ్ గా మొగుళ్లపల్లి మండల ప్రజలకు విశేష సేవలందించారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడుగా పనిచేసి..పార్టీని మండలంలో తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు కృషి చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడంతో..మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత జోష్ వచ్చినట్లయింది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గుర్రపు రాజిరెడ్డి, పినగాని సతీష్ లతో పాటు మరో వంద మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పడిదల ప్రకాష్ రావు, క్యాతరాజు సాంబమూర్తి, ఏలేటి శివారెడ్డి, బద్దం మోహన్ రెడ్డి, గుండాలపు తిరుపతి, తక్కల్లపల్లి రాజు తదితరులున్నారు.

# జోరు అందుకున్న కాంగ్రెస్ ప్రచార సభ భారీగా చేరికలు



**భీమదేవరపల్లి, నవంబర్ 3, మనం న్యూస్ :** మండలంలోని మల్లారం కొత్తకొండ రసూల్ పల్లి వీర్లగడ్డ తండా ధర్మారం మొదలగు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం మాజీ ఎంపీ ప్రస్తుత హుస్నాబాద్ శాసనసభ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జనాలు హాజరయ్యారు అంతే కాకుండా బిజెపి బీఆర్ఎస్ పార్టీల నుండి దాదాపుగా 200 మంది కొత్తకొండలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు కొత్తకొండ గ్రామ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారి చేరికతో పెద్ద ఎత్తున ఆయన వెంట అనుచరులు పార్టీలో చేరారు.పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ హామీ తో జనాలలో హర్షద్వానాలు వ్యక్తం చేశారు.అంతేకాకుండా పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే సతీష్ బాబుకి సవాల్ విసిరారు అభివృద్ధిపై వివిధ ఛానల్లో చర్చ వేదికలో పాల్గొంటామని అడిగితే వారు నిరాకరిస్తున్నారని నేను బహిరంగ చర్చకు సిద్ధమని ఈ చేతగాని ఎమ్మెల్యే అసమర్థ ఎమ్మెల్యే ఈ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి పనులు చేశారు తెలుపాలని గౌరవెల్లి పనులు పది సంవత్సరాలు గడిచిన ఇంకా పూర్తి చేయలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా అందించలేదని కొత్తకొండ ఆలయాన్ని అభివృద్ధి చేయలేదని పొన్నం ప్రభాకర్ సవాలు విసిరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే మహిళలకు గ్యాస్ సిలిండర్ 2500 రూపాయలు మహిళలకు 12000 రూపాయలకు రైతు కూలీలకు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాలు ఈ విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# స్టేషన్ ఘన్పూర్‌లో ఒకే ఒక నామినేషన్

**-తెలంగాణ నిరుద్యోగులను మోసం చేసిన పార్టీలను ఓడిస్తాం**

**-ఇండిపెండెంట్ అభ్యర్థిగా బొల్లాపాక రాజేష్**




**స్టేషన్గన్పూర్, నవంబర్ 3, మనం న్యూస్ :** స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో రానున్న శాసనసభ ఎన్నికలలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా బొల్లపాక రాజేష్ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి అందజేశారు. ఆయనతో పాటు పెసరు రమేష్ రాజారపుసుమన్, ఇమ్మడి సునీల్ జంపాల అఖిల్ పాల్గొన్నారు. అనంతరం రాజేష్ విలేకరులతో మాట్లాడుతూ ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన నేను గత నాలుగు సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తున్నానని రాష్ట్రంలో అనేక మంది యువకులు ఉద్యోగాలు లేకుండా రోడ్ల పైన తిరుగుతున్నారని ఇచ్చిన హామీలను ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చలేకపోవడంతో యువత ముందుకు రావాలనే ఉద్దేశంతో నేను నామినేషన్ వేషనని. ఈ రాష్ట్రంలో యువతకు అన్యాయం చేసిన పార్టీలను ఓడించడమే ధ్యేయంగా నాకు రాజకీయ గురువు అయినా స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆశీస్సులు తీసుకొని వచ్చి నామినేషన్ వేశానని ఆయన తెలిపారు. దళిత నియోజకవర్గం దళితులు నాకు మద్దతు తెలుపుతారని నమ్మకంతో నేను ఈరోజు పోటీలో ఉంటున్నానని ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉండి గ్రామాలలో తిరుగుతానని యువతను మహిళలను గ్రామాలలోని అట్టడుగు వర్గాల ప్రజలను కలుస్తానని ఓటు వేయమని ప్రార్థిస్తానని ఆయన తెలిపారు

## ఎమ్మెల్యే అరూరి కి మద్దతుగా నారాయణపురం గౌడ్ సంఘం సొసైటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం



**పర్వతగిరి, నవంబర్ 3, మనం న్యూస్ :** మూడోసారి కూడా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని నారాయణపురం గౌడ్ సంఘం సొసైటీ సభ్యులు ధీమా వ్యక్తం చేశారు. పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన నారాయణపురం గౌడ్ సంఘం సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో ముకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అరూరి రమేష్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా పార్టీలో వారికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి కెఎంసి వైస్ చైర్మన్, చౌటపల్లి పిఎసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మర యాకాంతం తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు ఒక్క నామినేషన్




**పరకాల, నవంబర్ 3, మనం న్యూస్ :** గత కొన్ని రోజులలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో నవంబర్ మూడవ తేదీ నుండి నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది అందులో భాగంగా టిఆర్ఎస్ బహిష్కృత నాయకుడు గజ్జి విష్ణు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆర్డీవో కార్యాలయంలో తొలి రోజు మొదటి నామినేషన్ వేయడం జరిగింది కార్యక్రమంలో వారు వెంట మచ్చ రాజేష్ వినయ్ తదితరులు ఉన్నారు

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**రైతులకు మేలు చేసే ఏకైక ప్రభుత్వం - కేసీఆర్ ప్రభుత్వం**

**24 గంటల కరెంటు కావాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలి**

**బిఆర్ఎస్ అభ్యర్ధి కడియం శ్రీహరి**



**రఘునాథపల్లి, నవంబర్ 3, మనం న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలలో నన్ను ఆశీర్వదించి గెలిపించండి మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కోరారు. శుక్రవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని పత్తేషాపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మీతండా, సోమయ్య కుంట తండా, మాదారం, దాసన్నగూడెం, కిలషాపురం తదితర గ్రామాల్లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రఘునాథపల్లి మండలం జనగామ నియోజకవర్గంలో ఉండేదని నాకు మీకు సేవ చేసే భాగ్యం కలగలేదని, ఎన్నికల్లో మీరు ఆశీర్వదించి గెలిపించి మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. రైతులకు మేలు చేసే ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని చెప్పారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చే ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో వారి అధికంగా పండలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుకు మేలు చేసే అభివృద్ధి పథకాలతో దేశంలోనే వరి పండించే హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను వెనక్కునెట్టి తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానానికి చేరుకుందని అన్నారు. 24 గంటల కరెంటు కావాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని మూడు గంటల కరెంటు కావాలంటే చెయ్యి గుర్తుకు ఓటేయాలని చెప్పారు. నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిపి, కడియం మార్పు చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, జడ్పిటిసిల జిల్లా ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, , సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ , నామాల బుచ్చయ్య, ఆయా గ్రామ సర్పంచ్ లు మడికంటి కర్ణకార్, విజయనాగేష్, నర్సింగరావు జనగామ జిల్లా, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం





**సంగెం, నవంబర్ 3, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో సంగెం మండలం కృష్ణ నగర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ పార్టీ మోస పూరితమైన మాటలను, కాంగ్రెస్ పార్టీ చేసే చిల్లర రాజకీయాలను ప్రజలను నమ్మకూడదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు.. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ కార్యకర్తలా వ్యవహరిస్తున్న డాక్టర్ రవి రాథోడ్

**-తక్షణమే సస్పెండ్ చేయాలి**

**-వరంగల్ పార్లమెంటరీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, గబ్బేట బాబు**

**శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారికి ఫిర్యాదు**



**పాలకుర్తి, నవంబర్ 3, మనం న్యూస్ :** నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటేషన్ పైన వైద్యాధికారిగా పనిచేస్తున్న రవిరాథోడ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లేంగుల యాదగిరి,గబ్బేట బాబు లు డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం తన సామాజిక వర్గానికి చెందిన గిరిజన నాయకులను మంత్రి కేటీఆర్ దగ్గరికి తీసుకువెల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా వ్యవహరించారని ఆరోపించారు. స్టేషన్ ఘనపూర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించవలసి ఉండగా మంత్రి అండదండలతో పాలకుర్తిలో ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటేషన్ పైన పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. గురువారం మంత్రి కేటీఆర్ దగ్గరికి తన సామాజిక వర్గాన్ని తీసుకొని వెళ్లి బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని రవి రాథోడ్ హామీ ఇచ్చినట్లు వారు ఆరోపించారు. రవి రాథోడ్ గత కొంతకాలంగా సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం పేరుతో రాజకీయాలు చేస్తూ మంత్రి ఎర్రబెల్లి అనుచరుడిగా వ్యవహరిస్తున్నారని తక్షణమే రవి రాథోడ్ ను ప్రభుత్వ విద్యాధికారిగా విధుల నుండి తొలగించాలని పాలకుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ కు ఫిర్యాదు చేశారు.ఆధారాలతో తగు విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## రాజన్న మెన్స్ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్లపల్లి, నవంబర్ 3, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నడిగోటి అక్షిత-రాము దంపతులు రూ 8 లక్షల వ్యయంతో చేపట్టిన రాజన్న మెన్స్ బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మొగుళ్ళపల్లి సర్పంచ్ మోటే ధర్మన్న, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ధర్మరాజులు ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని ఎంచుకోకుండా, ఉపాధి అవకాశాలను ఎంచుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు. నడిగోటి అక్షిత-రాము దంపతులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం నడిగోటి అక్షిత-రాము దంపతులు ఇచ్చిన తేనెటీ విందును అతిథులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పిడిసిల్ల గ్రామ ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు మల్సాని రాజేశ్వర్ రావు, పడిదల ప్రకాష్ రావు, ఏలేటి శివారెడ్డి, గుండారపు తిరుపతి, క్యాతరాజు రమేష్, కొత్తూరి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**నర్సంపేట, నవంబర్ 3, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణంలోని కమలాపురం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. పాకాల రైతులకు రెండు పంట పండే విధంగా గోదావరి నీళ్లు తెచ్చి రైతుల ఆశీర్వాదం పొందినానని అన్నారు. కాలువలకు ఆధునికరించి పునరుద్ధరణ చేపట్టి చివరి హెక్టార్ వరకు నీళ్ల అందించే బాధ్యతను తీసుకుంటామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ అందించిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు అవగాహన లేని మాటలతో ప్రజలను మోసం చేసి ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలను ప్రజలు గమనించాలని తెలియజేశారు. మాయమాటలు చెప్పి మోసపూరితమైన వాగ్దానాలు చేసే వారి మాటలు నమ్మినచో భవిష్యత్తులో గోసపడతారని అన్నారు. ఉనికి కోసం ప్రతిపక్షాలు , అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ అని ఎవరు కావాలో ప్రజలే న్యాయానిర్ణేతలు, ఎవరి సమర్థులో ఆలోచించి ఓటు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుర్రు రాజు, పట్టణ పార్టీ బాధ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 20 మంది

**-కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి**



**పాలకుర్తి, నవంబర్ 3, మనం న్యూస్ :** పాలకుర్తి మండలం నారబోయిన గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో 20 మంది బిఆరఎస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఉమ్మడి పరకాల మాలల ఆత్మీయ సమ్మేళనం




**పరకాల, నవంబర్ 3, మనం న్యూస్ :** మాలల ఆత్మీయ సమ్మేళనం లో బాగంగా తెలంగాణ మాల పోరాట సమితి సీనియర్ నాయకులు దుబాసి వెంకట స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరుమాండ్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజులలో మాలలు అంత ఏకధాటిగా నిలబడి మనకు రావాల్సిన రాజకీయ, సామాజిక రిజర్వేషన్లు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు తెలంగాణ రాష్ట్రంలో మాలల ఓట్లు కీలకం కాబట్టి ఈ తెలంగాణ రాష్ట్రంలో మాలలను గుర్తించాలని లేని సమక్షంలో మా సామాజిక వర్గం అందరం ఏకమౌతామని హెచ్చరించారు. ఇప్పటికీ మా వర్గాన్ని విలేజీలల్లో వినియోగించుకుంటూ మమ్మలని అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికీ రాజకీయ నాయకులు గెలవాలన్న ఎదైనా పండుగ అయిన మేము ముందుండి ప్రచారం చెయ్యనిధి ఏ ఒక్క రాజకీయ నాయకుడు ముందుకు పోలేదు ఏ ఒక్క పండుగ ముందుకు సాగదు అని తెలియచేశారు ఇవ్వాలా మేము గెలిపిస్తే ముందుండి నడిపిస్తే మమ్మలనే అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. కావున అందరూ ఏకమై ఇక నుండి అయినా సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబాసి కృష్ణ ప్రసాద్, శ్రీరాముల పైడి, కొనమాల పాపయ్య, బోగం శ్రీనివాస్, పంజాల సారంగపాణి, పసుల శంకర్, డా పి సంజీవ్ దండ్రి నారాయణ, దండ్రె సందీప్, మేకమల్ల వీరన్న, బందెల రఘుపతి మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు వార్డ్ మెంబెర్స్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు .

# నాయకపోడు సేవ సంఘం ఆధ్వర్యంలో కొమరం భీమ్ 83వ వర్ధంతి



**మల్హర్, నవంబర్ 3, మనం న్యూస్ :** మండలంలోని కొయ్యూరులో నాయకుడు సేవా సంఘం ఆధ్వర్యంలో కొమరం భీమ్ 83వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్ మాట్లాడుతు ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలు అత్యాచారాలు పోడుభూములపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని పోడు చేసుకున్న వ్యవసాయ భూమికి మళ్లీ పట్టాలు ఇవ్వాలని మైదాన ప్రాంతాన్ని ఏజెన్సీ ప్రాంతం కావాలని డిమాండ్ చేస్తున్నామని గుంటి రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తాజుద్దీన్ మలహర్ మండల్ కోఆప్షన్ అయూబ్ ఖాన్ కొయ్యూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఊరపెద్ది భాస్కర్ డివిజన్ ఉపాధ్యక్షుడు గుంటి నాగరాజు మలహర్ మండల్ అధ్యక్షులు గొట్టం లక్ష్మీనారాయణ మలహర్ మండల్ ఉపాధ్యక్షులు పెద్ది కొమురయ్య కొయ్యూరు గ్రామ ప్రధాన కార్యదర్శి తోట రాధాకృష్ణ కొయ్యూరు గ్రామ శాఖ సలహాదారుడు చేద దేవేందర్ గుంటి వినయ్ గడ్డం లచ్చన్న చేద లక్ష్మయ్య బిస్కుల లచ్చన్నా గొట్టం మల్లేష్ చేదా మనోహర్ గుంటి యశ్వంత్ తోట లక్ష్మణ్ గుంటి రాకేష్ వెంకటేష్ అక్షయ్ బన్నీ పాల్గొన్నారు

# పరకాల ముస్లింలు చల్లా వెంటే



**పరకాల, నవంబర్ 3, మనం న్యూస్ :** తెలంగాణా రాష్ట్రం ఏర్పడిననాటి నుండి ముస్లిం మైనారిటీల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది, వారంతా బిఆర్ఎస్ వెంటే ఉంటారని పరకాల మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ముఫీనా ఫాతిమా హమీద్ అన్నారు. గత పాలకులు ముస్లిం మైనారిటీలను ఓటర్లుగా మాత్రమే చూసే వారని, సిఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనారిటీల సంక్షేమనికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విదంగా పేద ముస్లిం ఆడ బిడ్డల వివాహానికి షాది ముబారక్ పథకం ద్వారా రూ,1,00,116 అందిస్తున్నారని తెలిపారు. మసీదు మౌజన్, ఇమామ్ లకు ప్రతి నెల రూ,5000 గౌరవ వేతనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. రంజాన్ మాసంలో నిరుపేద ముస్లింలకు బట్టలు, రంజాన్ విందును ఏర్పాటు చేస్తుందన్నారు. పేద ముస్లిం విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి పైన ఒక లక్ష 25 వేలు ఖర్చు చేస్తుందని తెలిపారు. చిరు వ్యాపారాలు చేసే పేద ముస్లిం కుటుంబాల కోసం 100 శాతం సబ్సిడీ తో ఒక లక్ష రూపాయల రుణం అందచేస్తున్నారని అలాగే పేద మహిళల కొరకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్లు అందిస్తున్నారని అన్నారు.ఇప్పుడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ ముస్లిం మైనారిటీలు చల్లా ధర్మారెడ్డి కి తమ మద్దతూ తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### తెలుగుదేశం పార్టీ నుండి

# బిఆర్ఎస్‌లో చేరికలు



**చెన్నారావుపేట, నవంబర్ 3, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీగా నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు అల్లాడి నారాయణ, అడుప మహేష్, జట్టబోయిన బిక్షపతి, రాధారపు సూరయ్య, సతీష్ భారీగా నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్ది . అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కాడి నుండి చేపట్టిన సంక్షేమ పథకాలు ఇతర ఏ పార్టీ వల్ల సాధ్యం కాలేదని కులం మతం పార్టీలకు సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి ఏ పార్టీ అధికారంలో ఉన్న చేయనటువంటి అనేకమైన అభివృద్ధి పనులు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగాయని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, వార్డ్ మెంబర్ రాసమల్ల సతీష్, తూటి శ్రీను, విజయరామరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో స్వతంత్ర అభ్యర్థిగా మంద యాకామల్ల నామినేషన్




**పాలకుర్తి, నవంబర్ 3, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా యాకమల్లు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ కు శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంద యాకమల్లు స్వతంత్ర అభ్యర్థిగా మొదటి నామినేషన్ పత్రాలలో సమర్పించడం జరిగినది. అనంతరం యాకమల్లు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో అగ్రవర్ణాల అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచి వారు ఆస్తులు సంపాదించుకుంటూ వాళ్ళ వర్గాలకే పని చేస్తున్నారని, బహుజన కులాల అభ్యర్థిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని, బహుజన కులాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# నేడు గండ్ర జ్యోతి మండలంలో పర్యటన



**మొగుళ్లపల్లి, నవంబర్ 3, మనం న్యూస్ :** ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మొగుళ్లపల్లి మండలంలోని మొగుళ్లపల్లి టౌన్, వేములపల్లి, కాసులపాడు, గుండ్ల కర్తి, పోతుగల్లు, ఆకినపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆయా గ్రామల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తిరుపతి రావు తెలిపారు

# ముఖ్య కార్యకర్తలను కలిసిన కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట, నవంబర్ 3, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం లోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించి కొత్తపల్లి గ్రామస్థులను, కార్యకర్తలను, కలుస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ వారితో మండలం అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ 8వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 3, మనం న్యూస్ :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోనీ 8వ డివిజన్ లో అరూరి రమేష్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బడుగు బలహీన వర్గాలకు ప్రవేశపెట్టి నటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కోరడం జరిగింది.డివిజన్ అధ్యక్షులు బక్కథట్ల రాజు ఆరూరి యువసేన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి పూజారి రాజు, వంద ఓట్ల ఇంచార్జి బక్కథట్ల శ్రీనివాస్ పూజారి శ్రీనివాస్ అలకుంట తిరుపతి మైనార్టీ నాయకుడు మహమ్మద్ సదాకలి పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలం నారబోయినగూడెం, గోపాలపురంలో విస్తృత ప్రచారం చేసిన మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, నవంబర్ 3, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం నారబోయినగూడెం, గోపాలపురం గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి సీఎం కెసిఆర్ చేసిన అభివృద్ధిని వివరించి మరోసారి తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంలో గ్రామ ప్రజలు మంత్రి ఎర్రబెల్లి కి ఎదురేగి పూలు చల్లి ఘన స్వాగతం పలికి మరోసారి గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ 10 ఏళ్లలో గ్రామాలను కడిగిన ముత్యంలా చేశామని, చేసిన అభివృద్ధిని వివరించారు. ఆలాగే సీఎం కెసిఆర్ ఆలోచనలకు రూపమే ఇంటింటికి మిషన్ భగీరథ నీటి పంపిణీ అన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన సీఎం కెసిఆర్ ని మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### మీట్‌ది ప్రెస్‌లో

## పాల్గొన్న రేవంత్ రెడ్డి




**బషీర్ బాగ్, నవంబర్ 3, మనం న్యూస్ :** శాసన సభ ఎన్నికల సందర్భంలో శుక్రవారం బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) నిర్వహించిన “ మీట్ ది ప్రెస్ ” కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు ఏ రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సంపాదకులు కే రామచంద్ర మూర్తి మోడరేటర్ గా వ్యవహరించగా ఐజేయూ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే విరాహత్ అలీ లతోపాటు ఆయా బాషలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ల 120 మంది పాత్రికేయులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### బిఆర్ఎస్, స్వతంత్య్ర అభ్యర్థిగా

## నామినేషన్ వేసిన రాజనాల శ్రీహరి



**వరంగల్, నవంబర్ 3, మనం న్యూస్ :** రాజనాల శ్రీహరి స్వతంత్ర అభ్యర్థి గా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా శుక్రవారం 2 సెట్ల నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా కు అందజేశారు.

### బీజేపీ వరంగల్ తూర్పు అభ్యర్థిగా

## నామినేషన్ వేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్, నవంబర్ 3, మనం న్యూస్ :** బీజేపీ వరంగల్ తూర్పు అభ్యర్థిగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు శుక్రవారం నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా కు అందజేశారు.

## ఏలేటి చూపు ఎటువైపు..?

**మొగుళ్లపల్లి, నవం బర్ 3, మనం న్యూస్ :** మొగుళ్ళపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తాకనుందా..? అంటే అవుననే అంటున్నాయి. బీఆర్ఎస్ వర్గాలు..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏలేటి నర్సింహారెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్న తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు సిరికొండ మధుసూదనాచారి నాయకత్వాన్ని బలపరుస్తూ 2010 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 సంవత్సరంలో మొగుళ్లపల్లి టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించారు. అనంతరం జరిగిన



పరిణామాలతో 2018 సంవత్సరంలో సిరికొండ మధుసూదనాచారపై కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి విజయం సాధించి, అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా అప్పటినుండి తనకు పార్టీలో తగిన ప్రాధాన్యత లేకపోవడంతో పార్టీ మారేందుకు తన అనుచరులతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఆయన పార్టీ వీడితే బిఆర్ఎస్ పార్టీకి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

# జోరు మీద ఉన్న కారు, తగ్గేదే లేదన్న కాంగ్రెస్








**-చెన్నారావుపేట ను ప్రసన్నం చేసుకున్న వారేనా పేటలో పాగా వేసేది....**

**-దొంతి పెద్ది మధ్య హెూరాహెూరు గెలిచేది ఎవరో నిలిచేదెవరో....**

**-మిగతా పార్టీలన్నీ నామ్‌కేవాస్తేనా ?**

**చెన్నారావుపేట, నవంబర్ 3, మనం న్యూస్ :** నవంబర్ 30 కొందరి నేతల తలరాతలు మారే రోజు ఒక్కసారిగా ముంచుకొచ్చిన ఎలక్షన్స్ తో పల్లెలో మొత్తం పండగ వాతావరణం నెలకొంది కారు జోరు మీదుంటే కాంగ్రెస్ తగ్గేదేలే అంటుంది అడపా దడప మిగతా పార్టీల నాయకులు ఓట్ల కోసం పాట్లు రాజకీయ నాయకుల ఎత్తుగడలు వ్యూహాలు ప్రతి వ్యూహాలు నేతలకన్నా కార్యకర్తల్లోనే పట్టుదల కనబడుతుంది. గత ఆరు నెలలకు ముందు నుంచే కారు ప్రచారం మొదలుపెడితే,కాంగ్రెస్ మాత్రం ని శబ్దంగా ఉండి ఎన్నికల నగారా మోగిన వెంటనే తగ్గేదేలే అంటూ ప్రచారంలో దూసుకుపోతుంది గత 10 సంవత్సరాలుగా బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి పనులు అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజల్లోకి వెళు తుంటే.కాంగ్రెస్ మాత్రం 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చ లేదంటూ ప్రతి వూహంగా ప్రచారం స్టార్ట్ చేసింది. దాదాపుగా గత పది రోజుల నుండి ఓరాహెూరీగా ప్రచారం కొనసాగుతోంది నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పదవి ఎవరని వరించాలన్న చెన్నారావుపేట మండలాన్ని మాత్రం ఒప్పించాలనే చెప్పుకోవాలి.కాంగ్రెస్ పార్టీ నుండి నర్సంపేట నియోజకవర్గంలో దొంతి మాధవరెడ్డి బరిలో ఉండడంతో తన సొంత మండలం కావడంతో గత కొంతకాలంగా చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది 2014లో ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ మాధవ రెడ్డి పై ఉన్న సొంత అభిమానం ప్రత్యర్థిగా బరిలో ఉన్న అప్పటి పెద్ది సుదర్శన్ రెడ్డిని ఓడించి ఎమ్మెల్యే గెలిచి సొంత పార్టీలోకి వచ్చి చేరినప్పటికీ కాంగ్రెస్ అధికారంలో రాకపోవడం మాధవరెడ్డికి చెడు చేసిందని చెప్పాలి. పార్టీ అధికారం లేకపోయేసరికి అభివృద్ధిలో వెనుకకు వెళ్లడంతో 2018లో పెద్ది సుదర్శన్ రెడ్డి చేతిలో ఓటమి పాలవడం జరిగింది గెలిచిందె తడు వు అధికార%శీ% చేతిలో ఉండడంతో చెన్నారావుపేట మండలాన్ని అభివృద్ధితో పాటు కాంగ్రెస్ లీడర్ ల మొత్తానికి తన వెంట తెచ్చుకోవడంలో పెద్ది సక్సెస్ అయ్యాడని చెప్పుకోవాలి.అయితే ఇప్పుడు జరిగే నవంబర్ 30. 2023 ఎలక్షన్ మాత్రం కాంగ్రెస్ లో నేతలు లేకున్నా ఓటర్ మాత్రం బలంగానే ఉన్నారనేది అంచనా ఏది ఏమైనా ఈ ఎలక్షన్ మట్టుకు పోటాపోటీ గానే ఉంటుందని చెన్నారావుపేట మండల ప్రజలు ఎటువైపు మొగ్గుచూపితే వారికే విజయం చేకూరుతుందనేది మనం పత్రిక విశ్లేషణ ఏది ఏమైనా ఎవరి గెలుపు ఓటమి ఎవరిది అనేది నవంబర్ 30 తరువాత తెలనుంది....